# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 74  ప్రకాశం, శనివారం 13- 12 - 2025    పేజీలు : 4    వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మార్జిన్ కనిపించక ప్రాణాలు కోల్పోతున్న వాహనదారులు





**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.....** చిల్ల చెట్లతో మూసుకుపోయి రోడ్డు ప్రమాదాలకు అడ్డాగా మారిన ఒంగోలు శ్రీశైలం రహదారి పొదిలి మండలం మాదిరెడ్డి పాలెం  మలుపు వద్ద చిల్ల చెట్లతో రోడ్డు మూసుకుపోయి మార్జిన్ కనిపించక ప్రతి నిత్యం రోడ్డు ప్రమాదాలకు స్పాట్ గా మారింది. ఇటీవల కాలంలో అనేక మంది వాహనదారులు దారి కనిపించక యాక్సిడెంట్ గురైన సందర్భాలు కోకొల్లలు.సంబంధించిన ఆర్ అండ్ బి శాఖ వారు కానీ మునిసిపల్ శాఖ వారు కానీ ఈ సమస్యను పరిష్కరించి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు......

## కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన దర్శి డిఎస్పి...

**పలు రికార్డులు పరిశీలన...**








**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** ఫిర్యాదుదారులకు జవాబుదారితనంగా ఉండాలని సూచన... కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ ను దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ నిర్వహించారు. పలు పెండింగ్ కేసుల పై విచారించి సమాచారం తెలుసుకున్నారు.
ఫిర్యాదు దారులకు జవాబుదారితనంగా, శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆయన సూచించారు.
పెండింగ్ కేసులను వీలైనంత తొందరగా పరిష్కరించాలని, ప్రజల మన్నలు పొందాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్,ఎస్సై శ్రీకాంత్ ,స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....


## జలవనరుల శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన దోర్నాల మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు సురవరం వీర రెడ్డి, పెద్దరావీడు మాజీ బీజేపీ అధ్యక్షులు కోటి రెడ్డి...





**క్రైమ్ కౌంటర్ న్యూస్.....ప్రకాశం జిల్లా.....** ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడుని శుక్రవారం దోర్నాల మండల మాజీ బీజేపీ అధ్యక్షులు సురవరం వీరా రెడ్డి , పెద్దరావీడు మాజీ బీజేపీ అధ్యక్షులు కోటి రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు అతిథి గృహం నందు కలిసి వినతి పత్రం అందజేశారు... గ్రామంలో ఉన్న చెరువు వెన్నా పాపిరెడ్డి సప్లయ్ ఛానల్ ద్వారా వెన్నా పాపిరెడ్డి చెరువుకు గతములో వచ్చేది. ఇప్పుడు సదరు వెన్నా పాపిరెడ్డి సప్లయ్ ఛానల్ పూర్తిగా బూడిపోయినది. దీని ద్వారా వెన్నా పాపిరెడ్డి సప్లయ్ ఛానల్ నుండి వెన్నా పాపిరెడ్డి చెరువుకు వచ్చు నీరు మొత్తము కూడా వృధా అవుతున్నది. దీని ద్వారా గ్రామములో సుమారు 550 బోర్లు ఎండి సరిగా నీరు రావడం లేదు మరియు మంచి నీటి సమస్య కూడా తీవ్రముగా వున్నది. ట్రాక్టర్ల ద్వారా నీటిని తోలుచున్నారు. వెన్నా పాపిరెడ్డి చెరువు కాలువ రిపేరు చేసిన యెడల పెద్ద బొమ్మలాపురము బావులలో నీటి మట్టము పెరిగి మంచి నీటి సమస్య తీరును మరియు పంట పొలాలలోని బోర్లలో నీరు వచ్చి పంటలు సుభిక్షంగా పండును. దీని ద్వారా గ్రామము కూడా అభివృద్ధి చెందును. సదరు వెన్నా పాపిరెడ్డి సప్లయ్ ఛానల్ ను రిపేరు చేయుటకు కొంతమంది ఆటంకము కలిగించుచున్నారు వారు మంత్రి తెలియజేశారు....

## ఆరోగ్యం పొందడం అందరి హక్కు




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** టి.మండల న్యాయ సేవ అధికార  సంఘం చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ  ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం జరిగింది.అంతర్జాతీయ యూనివర్సిటీ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా ఈరోజు న్యాయ విజ్ఞాన సదస్సు ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ లో మండల న్యాయ సేవా అధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగి%శీ%ది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు పండిత్ సంపత్ కుమార్,న్యాయవాది ముప్పవరపు. కిషోర్ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ యూనివర్సిటీ హెల్త్ కవరేజ్ డే ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా అవసరమైన ఆరోగ్య సేవలను పొందగలిగేలా బలమైన మరియు స్థితిస్థాపకమైన ఆరోగ్య వ్యవస్థలను నిర్మించాలని ఈరోజును అంతర్జాతీయంగా ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు. అందరూ ఆరోగ్యం పొందే విధంగా  ప్రోత్సహిస్తుంది, ఆరోగ్య సేవలు పొందే హక్కు ప్రజలందరికి కల్పించిందని అన్నారు. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించుటకు అనుమతి కల్పించిన కందుకూరు ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఇంద్రాణికు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది తో పాటు ఆరోగ్య కార్యకర్తలు  పాల్గొన్నారు.

## హిందీ ,ఇంగ్లీషు సంచికలతో ఏడవ నివేదిక.. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**పార్లమెంట్ సమావేశాల్లో 2025-26 సంవత్సరానికి గాను గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయి కమిటీ యొక్క అమృత్ (పట్టణ పునరుజ్జీవనం మరియు రూపాంతరం కోసం అటల్ మిషన్) పథకంపై, ప్రత్యేకంగా పట్టణ త్రాగునీటి పై కేంద్రితమైన సమీక్ష అంశంపై హిందీ ఇంగ్లీష్ సంచికలతో కూడిన ఏడవ గృహ  పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు  పార్లమెంట్  సభ్యులమాగుంట శ్రీనివాసులు రెడ్డి  నివేదికను ప్రవేశ పెట్టారు.

## ఏహెచ్ ఎస్ డా :ఇంద్రాణిను కలసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జునరావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఏరియా ఆసుపత్రికి నూతనంగా నియమింపబడిన సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణిని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సర్వశ్రీ గడ్డం మాలకొండయ్య ముప్వల భూషయ్య శిఖా తిరుపాలులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి శుభాభినందనలనుతెలిపారు. ఈ నెలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షత జరిగే అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించవలసిన అంశాలపై ఆమెతోతో చర్చించడం, ఆసుపత్రి అభివృద్ధి కోసం, రోగుల  వారి సహాయకుల కోసం తీసుకోవలసిన వసతులను  నిమిత్తం  చర్చించారు.

## చంద్రబాబుపై గుడివాడ అమర్నాథ్ విమర్శలు

సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా వైఎస్ జగన్ ప్రకటించారని, 2014లో చంద్రబాబు ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి పరిశ్రమలు జగన్ కృషి వల్లే వచ్చాయని తెలిపారు. గుజరాత్‌లో లూలూ సంస్థ ఎకరా భూమి కోట్లాది రూపాయలకు కొనుగోలు చేస్తుంటే, ఏపీలో తక్కువ ధరకు ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేకపోతోందని, ప్రకటనల్లో లోకేష్‌ను ప్రమోట్ చేయడానికే ప్రభుత్వ నిధులు వాడుతున్నారని విమర్శించారు.



